# సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

మంగళవారం 17 ఫిబ్రవరి 2026


## జిల్లాను పురోగతి వైపు నడిపిద్దాం..!!

జిల్లా అధికారులకు దిశ నిర్దేశం చేసిన... జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్.



పుట్టపర్తి ఫిబ్రవరి 16 సీమ వార్త.

కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ కాన్ఫరెన్స్ హాలు కలెక్టరేట్ నందు జిల్లా అధికారులతో ౹ా4 (బంగారు కుటుంబం),100 రోజుల కార్యాచరణ ప్రణాళిక (విద్య), క్లెయిమ్ చేయని డిపాజిట్లు, ప్రతికూల వార్తలు – – నివారణ చర్యలు,ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంపు, పి జి ఆర్ ఎస్ ,గృహ నిర్మాణ కార్యక్రమం,పీఎం సూర్య ఘర్ పథకం,స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ,గ్రామీణ ౘ పట్టణ తాగునీటి సరఫరా,జూజలు ౘ ఐ హెచ్ హెచ్ ఎల్ పురోగతి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అంశాలు, పిపిబి లు,రీసర్వే కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ జరిపినారు. ప్రభుత్వము కేటాయించిన లక్ష్యాలను సాధించాలని, దీ మరియు జ గ్రేడ్లో వున్న జిల్లా శాఖ అధికారులను వారికి సంబందిచిన శాఖలను మెరుగైన గ్రేడ్ సాధించి పురోగతి వైపు నడిపించాలని జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేసినారు.ఈ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్,డిఆర్ఓ సూర్య నారాయణ రెడ్డి,సిపిఓ విజయ్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శివ నామస్మరణలో... మార్మోగిన లేపాక్షి!

లేపాక్షిలో శివ పార్వతుల బ్రహ్మరథోత్సవం

రథోత్సవానికి తరలివచ్చిన అశేష భక్తజనం

శివనామస్మరణతో మార్మోగిన లేపాక్షి వీధులు

రథం పైనసున్న స్వామి అమ్మవార్లను దర్శించుకొని పునీతులైన భక్తులు

ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం.







లేపాక్షి ఫిబ్రవరి 16 సీమా వార్త :

మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని లేపాక్షి శ్రీ దుర్గా వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శివపార్వతుల బ్రహ్మ రథోత్సవ కార్యక్రమం అందత్యం అత్యంత వైభవంగా భక్తుల శివనామస్మరణ.. హరిహర నామ స్మరణాల మధ్య అత్యంత వైభవంగా సాగింది. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయ కులు సురేంద్ర, ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో రథోత్సవ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి బ్రహ్మరథోత్సవాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరణ గావించారు. - మిగతా3లో

## దేశవాళి పశువుల్ని కాపాడుకుందాం!

....పరిటాల ట్రస్ట్ ఆధ్వర్యంలో దేశవాళి ఎద్దులతో రాతి దూలం లాగుడు పోటీలు

...ఉత్సాహంగా సాగిన పోటీలు.. బహుమతుల ప్రదానం చేసిన సునీత

....క్యాంప్ కార్యాలయంలో మండలాధికారులతో సమావేశం

....తాగునీటి సమస్య, గ్రామాల్లో సమస్యలపై చర్చ





అనంతపురం ఫిబ్రవరి 16 సీమ వార్త.

ఇటీవల కాలంలో దేశవాళి పశువులు కనిపించకుండా పోతున్నాయని.. వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం బి.యాలేరు గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేశవాళి రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఎద్దులతో ఈ పోటీలకు తరలివచ్చారు. గ్రామంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ పోటీలు సాగాయి. పోటీల్లో పాల్గొనేందుకు - మిగతా3లో

## తిమ్మమ్మ మర్రిమాను.... ఖ్యాతిని మరింత పెంచుతాం..!!

....తిమ్మమ్మ మర్రిమానులో మహాశివరాత్రి వేడుకలలో మారు మ్రోగిన శివనామ స్వరం.......

...తిమ్మమ్మ మర్రి మాను టూరిజం హబ్ గా కాబోతుంది ఎమ్మెల్యే కందికుంట, ఎంపీ బీకే పార్థసారథి.

....రూ... 6 కోట్లతో మర్రిమానులో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేస్తాం పర్యాటకుల రద్దీ పెంచుతాం ఎమ్మెల్యే కందికుంట.....





## ప్రతి గుడి ముందు రాయలవారి విగ్రహం ఏర్పాటు చేయాలి

జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి.

సనాతన ధర్మ పరిరక్షకుడు శ్రీకృష్ణదేవరాయలు.

ఆనాడే ఆలయాల పరిరక్షణకు లక్షల కోట్లు వెచ్చించిన ఘనుడు కృష్ణదేవరాయలు.

ఆనాడు రాయలవారు పాటించిన రాజనీతి ని .... నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలి.

గోరంట్లలో 555వ జయంతి వేడుకల్లో...చరిత్రకారుడు మైనా స్వామి.

గోరంట్ల ఫిబ్రవరి 16:సీమ వార్త

విజయనగర సామ్రాజ్య మహా చక్రవర్తి, మహాధర్మవేత్త, సనాతన ధర్మ పరిరక్షకుడు, హిందూరాయ సురత్రాణ బిరుదాంకితుడు శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలు ప్రతి గుడి ముందు ఏర్పాటు చేయాలని చరిత్రకారుడు మైనాస్వామి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల విజయనగర్ లో శ్రీకృష్ణదేవరాయల 555వ జయంతి సందర్భంగా సోమవారం నాడు ఆయన మాట్లాడుతూ కొన్ని వేల దేవాలయాలను రాయలవారు నిర్మించి, సనాతన ధర్మాన్ని పరిరక్షించినందుకు నివాళిగా రాయల విగ్రహాలను ప్రతి గుడి ముందు ఏర్పాటు చేయడం ప్రభుత్వ విద్యుక్త ధర్మమని ఆయన అభిప్రాయ పడ్డారు. కృష్ణ దేవ రాయల వారు తమ పాలనా కాలంలో గుడులకు ఇచ్చిన వజ్ర వైఢూర్యాలు, రత్నఖచిత బంగారు ఆభరణాలు, భూముల విలువను లెక్కకట్టితే లక్షల కోట్ల సంపద అవుతుందని మైనాస్వామి అంచనా వేశారు. ఆలయాల ముందు విగ్రహాల ఏర్పాటు గురించి మాట్లాడడానికి దేవాదాయ శాఖ మంత్రిని త్వరలో ఒక చరిత్రకారుల బృందం కలుస్తుందని ఆయన పేర్కొన్నారు.చేతికి



చిక్కిన శత్రువులను రాజబంధువులుగా భావించి,రాయలవారు పాటించిన రాజనీతిని నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలని చరిత్రకారుడు చెప్పారు.ఫిబ్రవరి 16న రాయల జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, రాయల పరిపాలనను ప్రభుత్వం మార్గదర్శకంగా తీసుకోవాలని రాష్ట్ర డైరెక్టర్ సోమశేఖర్ కోరారు. తెలుగుదేశం నాయకులు నరేంద్ర, లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు సంతోష్, నగేష్, డాక్టర్ పూల ఆదేష్, విశ్వంభరసంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, నాగభూషణ తదితరులు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీమ వార్త తెలుగు దినపత్రిక

# కోటి ఖర్చుతో... హైవే నుంచి గొల్లపల్లికి తారు రోడ్డు.

.... టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా పనులు ప్రారంభం.

**గోరంట్ల ఫిబ్రవరి 16 సీమ వార్త:** ఎన్నో ఏళ్లుగా ఎన్నో ప్రభుత్వాలు మారిన గొల్లపల్లి గ్రామానికి శాశ్వత రోడ్డు లేక మట్టి రోడ్ లోనే తమ రాకపోకలను సాగిస్తున్న నేపథ్యంలో మంత్రి సవితమ్మ చొరవతో మంజూరైన కోటి రూపాయల నిధుల ఖర్చుతో ఆ గొల్లపల్లి గ్రామానికి శాశ్వత తారు రోడ్డు నిర్మాణానికి నాంది పలికారు. ఈ సందర్భంగా సోమవారం మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమాలు చేపట్టి స్థానిక వడిగేపల్లి సర్పంచ్ నరసింహామూర్తి నేతృతంలో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ సోమశేఖర్, టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్,వడిగేపల్లి పంచాయతీ సర్పంచ్ నరసింహ మూర్తి, పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లల చెరువు చంద్ర, నిమ్మల శ్రీధర్, జనసేన అధ్యక్షులు సంతోష్,మాజీ సర్పంచ్ ఉత్తమరెడ్డి, యువదళం అధ్యక్షులు పచ్చ అశోక్, కాంట్రాక్టర్ ధనుంజయ నాయుడు, ఏపీ ఎన్జీవో మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి,సీనియర్ హరీష్ రెడ్డి, రామాంజినేయులు, మనోహర్, పసుపులేటి శ్రీనివాసులు, గంగిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రోహిత్, కురబ మల్లికార్జున, శంకర, ప్రతాప్ నాయుడు, శంకర, చంద్ర నాయక్. చంద్రశేఖర్ డీలర్. చంద్రశేఖర్ రెడ్డి. సాలెప్ప, ఆదినారాయణ. రాజారెడ్డి, రవీంద్ర మూర్తి ఆంజనేయులు. బాలాజీ.ప్రతాప్ నాయుడు బాలకృష్ణ నాయుడు, రాజారెడ్డి, నారెప్ప శ్రీనివాసులు,శ్రీశైలం శ్రీనివాసులు,కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలులి పాల్గొన్నారు.




# 40 ఏళ్ల నాటి... స్నేహితులు పరిమళించిన స్నేహ బంధం.

.... గోరంట్లలోని పెన్షనర్స్ భవన్ రెండవ అంతస్తుకు... పూర్వపు విద్యార్థులు లక్ష విరాళం.

**గోరంట్ల ఫిబ్రవరి 16 సీమ వార్త:** గోరంట్ల పట్టణం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 40 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థుల బృందం 2012వ సంవత్సరంలో కొంతమంది మిత్రుల సహాయంతో మొదటి సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సోమవారం ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ పరంపరలో తాము చదువుకున్న ఉన్నత పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహం ఏర్పాటుతో పాటుగా ఆపదలో ఉన్న మిత్రులకు సుమారు 10 లక్షల రూపాయలు వరకు విరాళం అందజేయడం జరిగింది తమ చిన్ననాటి గురువులు నిర్మిస్తున్న పెన్షనర్ భవన్ రెండవ అంతస్తుకు తమ వంతు గురుదక్షిణగా ఒక లక్ష రూపాయలు సోమవారం తమ గురువు రఘురామి రెడ్డి కి అందజేయడం జరిగినది. ఈ మిత్రబృందంలో విదేశాలలో ఉన్న మిత్రులు రణధీర్,జగదీష్ ,రఫీ, వీరితో పాటుగా వ్యాపారవేత్తలు జి ఎం రంగారావు, శ్రీనాథ్, మరియు డాక్టర్ సంజయ్, డాక్టర్ సోమనాథ్ , శ్రీనివాసులు,రమేష్, చంద్రశేఖర్,సురేష్ కుమార్ రెడ్డి , సుబ్రమణ్యం, సుధారాణి, నిర్మల, విజయలక్ష్మి, వాణిశ్రీ, పద్మ, రాజేశ్వరీ, స్థానిక మిత్రులు ప్రభాకర్ రెడ్డి , డాక్టర్ మురళి,.వెంకటేష్ విజయశేఖర్, సురేంద్ర, అజ్మతుల్లా, షబ్బీర్, జాఫర్, అబ్దుల్లా, ఖగేంద్ర, మేదర చంద్ర, శివప్ప ,మరియు ప్రధానోపాధ్యాయులు నౌషాద్ ఉపాధ్యాయులు కృష్ణవేణి, రామకృష్ణ, మంజునాథ్ , భాస్కర్ రెడ్డి,తిరుపాల్ నాయక్, తదితర మిత్రులు ఐకమత్యంగా అందిస్తున్న సహాయ సహకారాలే ఈ దాతృత్వానికి కారణం. ఈ మిత్ర బృందం మరెన్నో విద్యార్థి బృందాలకు ఆదర్శం కావాలని కోరుకుంటున్నాం.



# ముంచుకొస్తున్న నీటి ఎద్దడి...
# పల్లెల్లో ప్రజలు పరుగులు.

**మడకశిర ఫిబ్రవరి 16 సీమ వార్త:** నియోజకవర్గం పరిధిలోని గుడిబండ మండలం శంకరగల్లు గ్రామంలో మంచినీటి సమస్య తీవ్రం కావడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శంకరగల్లు గ్రామంలో గత కొన్ని రోజులుగా మంచినీటి సరఫరా సక్రమంగా లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం మహిళలు వృద్ధులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామంలో పైపులైన్ ద్వారా నీటి సరఫరా సరిగా జరగకపోవడం వల్ల ప్రతిరోజూ తాగునీటి కొరత ఏర్పడుతోంది. సమస్యపై పలుమార్లు అధికారులకు తెలియజేసినా సరైన చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం గ్రామ ప్రజలు వ్యవసాయ బోర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యుత్ సరఫరా ఏ సమయంలో ఉంటుందో ఆ సమయంలో వేచి ఉండే మంచినీటిని తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని గ్రామ ప్రజలు



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి, గ్రామ ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా



కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## మాట నిలబెట్టుకున్న శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం

– బంటనహళ్,గుంతకల్లు రోడ్డు నిధులు,మంజూరు,బంటనహళ్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గారికి ఘన సన్మానం

**గుంతకల్ ఫిబ్రవరి 16 సీమా వార్త :** గుంతకల్,బంటనహళ్ గ్రామ అభివృద్ధికి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరోసారి తన కట్టుబాటును చాటుకున్నారు బంటనహళ్ గుంతకల్లు రహదారి నిర్మాణానికి రూ. 4.3 కోట్ల నిధులు మంజూరు చేయించడంతో పాటు బ్రిడ్జ్ పనులకు కూడా ఆమోదం సాధించడంతో గ్రామ ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది.రాజకీయంగా నన్ను నిలబెట్టింది బంటనహళ్ ప్రజలే. ఆ గ్రామ అభివృద్ధి నా ధర్మం. రూ. 4.3 కోట్ల రోడ్డు మరియు బ్రిడ్జ్ మంజూరు చేయించి నా మాటను నిలబెట్టుకున్నాను" అని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టులు పూర్తయిన తరువాత గ్రామ ప్రజలకు రాకపోకలు మరింత సులభమవుతాయి. విద్యార్థులు, రైతులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోతాయి. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.రోడ్డు మరియు బ్రిడ్జి నిధుల మంజూరుపై ఆనందం వ్యక్తం చేస్తూ బంటనహళ్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శివనామ స్మరణాలతో శివునికి ఘనంగా ప్రత్యేక పూజలు, వేల సంఖ్యలో తరలి వచ్చిన శివభక్తులు

– ప్రత్యేక వంటకాలతో అన్న దాన కార్యక్రమం....

– దేవాలయము కు రంగు రంగుల విధ్యుత్ దీప్పాలంకరణలు...

రొద్దం ఫిబ్రవరి 16(సీమవార్త)

మండలములోని శివాలయాల్లో శివునికి శివనామా స్మరణాలతో పూజలు ఘనంగా జరిగాయి అందులో భాగంగా మండలము లోని భూధిపల్లి గ్రామము లో నీ శివాలయములో శివనామా స్మరాణాలు మారు మ్రోగాయి వేలాదిమంది భక్తా ధులు తరలి రావడముతో ఆలయ ప్రాంగణము అంతా క్రిక్కిరిసి పోయింది. ఆలయములో స్వామీ వారికి రెండురోజులు అభిషేకం లు చేసి ప్రత్యేక అలంకారణాలు చేశారు అర్చకులు సుధీర్ స్వామీ. ఆలయానికి రకరకాల విధ్యుత్ దీపాలంకరణలు చేశారు. అలాగే లోపల ఆలయములో పూలతో అలంకరణాలు చేశారు. వచ్చిన భక్తులు నాగులకు, మరియు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి వారి మొక్కులు తీర్చుకొన్నారు. అదేవిధంగా భక్తా దుల కోసము రకరకాల వంటకాలతో అన్నధాన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భూధిపల్లి గ్రామస్థులు, బక్తాదులు పాల్గొన్నారు.




## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 555 వ జయంతి.

**పుట్టపర్తి ఫిబ్రవరి 16 సీమ వార్త.:** దక్షిణ భారతదేశ మహా చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల 555వ జయంతినిపుట్టపర్తి సాయి ఆరామం లో సోమవారం ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తి బలిజ సంగం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయల జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పుట్టపర్తి బలిజ సంగం తరుపున పుట్టపర్తి శాసన సభ్యురాలు బలిజల వినతుల మేరకు శ్రీకృష్ణ దేవరాయుల జయంతి వేడుక ను. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నిర్వహించాలని. బలిజల ను బీసీలలో చేర్చుటకు రాష్టం లోని శాసన సభ్యులు శాసన సభ లొ చర్చించి బలిజ, కాపులను బీసీల్లో చేర్చాలని, కూటమి నాయకులను కోరారు. కాపు కార్పొరేషన్ కు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లొ నాయకులు చింతా దామోదర్, బాల గంగాధర్, రాము , మారుతి ఆంజనేయులు ఆదినారాయణ ,ముత్యాలు, మధు, సంగా శ్రీనివాసులు ఆకుల మల్లికార్జున, సమ్మిటి శీనా ,రామాంజినేయులు, హరినాథ్, నవీన్, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.



## పరమశివుని సేవలో ఎమ్మెల్యే పరిటాల సునీత

...తన నివాసంలో స్పటిక లింగానికి ప్రత్యేక పూజలు

....నసనకోటలోని పురాతన శివాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే

**రామగిరి ఫిబ్రవరి 16 సీమ వార్త:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పరమేశ్వరుని సేవలో గడిపారు. రామగిరి మండలం వెంకటాపురంలోని తన నివాసంలో పరమేశ్వరుని స్పటిక లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబసభ్యులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నసనకోట గ్రామంలోని పురాతన శివాలయానికి వెళ్లారు. అక్కడ గ్రామస్థులు, టీడీపీ నాయకులతో కలిసి పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ మహాదేవుని ఆశీస్సులతో రాప్తాడు నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. పేరూరు జలాశయానికి నీరందించే పనులు త్వరగా పూర్తై..ఈ ప్రాంతానికి కృష్ణజలాలు త్వరగా అందాలని కోరుకున్నారు.




## సిబ్బంది ఆధ్వర్యంలో ఎంపీడీవో రామారావు జన్మదిన వేడుకలు

**అమరాపురం ఫిబ్రవరి 16 సీమవార్త:** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ ఈరన్న మరియు ఉపాధి హామీ సిబ్బంది పరిపాలన అధికారి విశ్వేశ్వర ఆరాధ్య, ఈవో ఆడి ప్రసాద్ తదితరుల సమక్షంలో ఎంపీడీవో రామారావు జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సిబ్బంది మరియు ఎంపీపీ సమక్షంలో కేక్ కట్ చేసినారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ టిడిపి ఉపాధ్యక్షుడు చెన్నప్ప మరియు టెక్నికల్ అసిస్టెంట్లు హనుమంతరాయ, ఈరన్న, జూనియర్ అసిస్టెంట్ రవి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు గౌడరంగప్ప ,నాగరాజు, ప్రదీప్ రెడ్డి, దేవరాజు, ఎర్రగుంటప్ప, ఓంకార్, మంజు, వెంకటేష్, కంప్యూటర్ ఆపరేటర్ జయరంగప్ప, ప్లాంటేషన్ మేనేజర్ నరహరి తదితరులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## శివరాత్రి సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

**మడకశిర ఫిబ్రవరి 16 సీమ వార్త** శివరాత్రి పండుగ సందర్భంగా శివాలయములో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని వివిధ శివాలయాల్లో ప్రత్యేక పూజలు పాల్గొని నిర్వహించారు. ఉదయం నుండే వివిధ దేవాలయాల్లో శివాలయాలను దర్శించి ప్రత్యేక పూజలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా పారిశ్రామికవేత్త సాయిరాం ఇండస్ట్రీ అధినేత చిత్తయ్య, సీనియర్ టిడిపి నాయకుడు బల్లికట్ట ఈరన్న, తదితరులు పాల్గొన్నారు.



## హేమావతి సిద్దేశ్వరుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ

**అమరాపురం ఫిబ్రవరి 16 సీమవార్త:** మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామిని శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి ఆశీస్సులను పొందారు. అదేవిధంగా దొడ్డేశ్వర దేవాలయంలో స్వామివారికి మహా రుద్రాభిషేకం మరియు పంచామృతాభిషేకం కార్యక్రమాలతో పాటు విశేష పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ అర్చకులు స్వామి యొక్క ఆశీస్సులు అందించడంతోపాటు ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, ఈవో నరసింహారాజు లు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయ కుమార్, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు, మండల టిడిపి క్లస్టర్ కన్వీనర్ లు అగ్రహారం నవీన్, హేమావతి కృష్ణమూర్తి, ఉపాధ్యాయుడు హేమావతి సూర్యనారాయణ , ఎస్సీ సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, నాగోనపల్లి మంజునాథ్, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కుమార్ స్వామి, తిప్పజ్జ, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, శివకుమార్, గౌడరంగప్ప ,మహాలింగప్ప, ఓంకార్ స్వామి, వడ్డే గోవిందప్పతదితరులు పాల్గొన్నారు



## రూపుదిద్దుకున్న శివ కేశవులు విగ్రహండ.

**గాండ్లపెంట ఫిబ్రవరి 16 సీమవార్త:** మండల కేంద్రానికి సమీపంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి గుడి ముందు భాగంలో చేపట్టిన శివ కేశవులు విగ్రహం అన్ని హంగులతో రూపు దిద్దుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఆదర్శ పాఠశాలకు చెందిన హెచ్ఎం మల్లికార్జున కరస్పాండెంట్ మహేష్ అన్నతమ్ములిద్దరూ ఇక్కడ శివ కేశవులు విగ్రహ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు.సుమారు రూ.3 లక్షల వ్యయంతో 22.2 అడుగుల ఎత్తు గల శివ కేశవులు విగ్రహాన్ని చేపట్టారు. తమిళనాడు కు చెందిన శిల్ప కళాకారులు ఈ విగ్రహాన్ని అద్భుతంగా చేపట్టారు. అత్యంత సుందరంగా ఈ శివ కేశవులు విగ్రహాన్ని చేపట్టడంతో ఈ మార్గంలో వెళ్లే వారిని ఎంతగానో ఆకట్టుకుంటోంది. త్వరలో శివకేశవులు విగ్రహాన్ని ప్రారంభించేందుకు నిర్వాహకులు తగిన ఏర్పాట్లను చేస్తున్నారు.



అయ్యప్ప స్వామి గుడి వద్ద రూపుదిద్దుకున్న శివకేశవులు విగ్రహం..

## పారిశ్రామిక వేత్తను సన్మానించిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి

**మడకశిర ఫిబ్రవరి 16 సీమ వార్త:** ప్రముఖ పారిశ్రామికవేత్త సాయిరాం ఇండస్ట్రీస్ అధినేత చిత్తయ్యను సోమవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలానికి చెందిన చిత్తయ్య బెంగళూరులో స్థిర నివాసం ఉంటూ ఎంతోమందికి ఉపాధి కల్పించడం జరిగిందని, నియోజకవర్గంలోని చాలామంది నిరుపేదలను ఆదుకోవడానికి ఎల్లప్పుడూ ముందుంటారని ఈ సందర్భంగా ఆయనను సన్మానించడం జరిగింది. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కుటుంబ సభ్యులు అందరూ కలిసి పారిశ్రామికవేత్త చిత్తయ్యను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా చిత్తయ్యా భార్య కూడా బెంగళూరులో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకుడు బల్లికట్ట ఈరన్న తదితరులు ఉన్నారు.



## ఇరుముడి ధరించి శ్రీశైలం బయలుదేరిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి





**మడకశిర ఫిబ్రవరి 16 సీమ వార్త** శివమాల ధరించి 41 రోజులు పూజా కార్యక్రమాలు నిర్వహించి చివరి రోజు శివమాల ధరించి శ్రీశైలం స్వామివారిని దర్శించడానికి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తరలి వెళ్లారు. శివమాల దీక్షతో ప్రతిరోజు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సోమవారం శ్రీశైలం బయలుదేరిన గుండుమల తిప్పేస్వామిని నియోజకవర్గంలోని టిడిపి నాయకులు ఘనంగా ఇరుముడితో సాగనంపారు. ఈ కార్యక్రమంలో ఆగలి జడ్పిటిసి ఉమేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెనన్ చు యాదవ్, కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ ఎంపీపీ నరసింహప్ప, తాలూకా తెలుగులో అధ్యక్షుడు నారాయణ, పట్టణ మూడవ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నరేష్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు చంద్రశేఖర్, గుడిబండ బూత్ ఇంచార్జ్ జానీ, ఇతర టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్థివ దేహాలకు నివాళులర్పించిన గుట్ట బాబు

**టి సుండుపల్లె ఫిబ్రవరి 16 సీమ వార్త** :మండల పరిధిలోని పొలిమేరపల్లి గ్రామం గుంతరాజపల్లె కు చెందిన శివరాజు తండ్రి చోళరాజు సుబ్బరామరాజు చిన్న గొల్లపల్లి గ్రామం తుంగూడు వడ్డేపల్లి కు చెందిన కుంచపు లక్ష్మయ్య ల పార్థివ దేహాలకు నివాళులర్పించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్జర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు గుట్ట బాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రెడ్డయ్య రాజు, వెంకటరామరాజు సుబ్బరామరాజు, చంద్రశేఖర్ రాజు రాఘవ రాజు, వెంకటరాజు, చిన్న వెంకటరాజు నాగరాజు,సుబ్బరామప్ప నాయుడు,, టీడీపీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట కమిటీ సభ్యులు గురిగింజ కుంట రెడ్డి మల్లప్ప నాయుడు, జరుగుమల్లి రమణయ్య, వీరబల్లి రాజా, మహేశ్వర రాజు మణికుమార్ రాజు, రఘురామరాజు శంకర్రాజు వీర నాగయ్య, వెంకటరమణ, దేవేంద్ర, పాల్గొన్నారు.



## అగ్గి పెట్టె వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**పెనుకొండ ఫిబ్రవరి 16 సీమవార్త.**కొండలకు అగ్గి పెట్టె వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని సాహితి గగన్ మహల్ ట్రస్ట్ అధ్యక్షులు ప్రతాఫ్ రెడ్డి అన్నారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లాకలెక్టర్ శ్యాంప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఉమ్మడి జిల్లాలోనో 63 మండలాల్లో అటవి విస్తీర్ణం కేవలం 10 శాతం మాత్రమే ఉందన్నారు.కొండలు,గుట్టలు,బంజర భూములు,రహదారులలో ఇరువైపుల ఉన్న చెట్లను సంరక్షించు కోవాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలన్నారు.జనవరి నుండి మార్చి వరకు చెట్లు అగ్నికి ఆహుతి కాకుండ సంరక్షించాలన్నారు.అగ్గి పెట్టడంవల్ల అడవి జంతువులు, పశుపక్షాదులు మరనిస్తున్నాయన్నారు.ఫారెస్ట్ అధికారులు,పోలీసులు,ఉపాధి హామీ సిబ్బంది తో నిఘా ఉంచి అగ్గి పెట్టె వారిని డ్రోన్ కెమరాలద్వార గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# నేడు హెంజేరు సిద్దేశ్వరస్వామి అగ్నిగుండం

**- ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ మరియు అధికారులు**

**అమరాపురం ఫిబ్రవరి 16 సీమవార్త:** మండలంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో బాగంగా మంగళవారం అగ్నిగుండం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ లుతెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్ర మరియు కర్ణాటక తెలంగాణ తదితర ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులకు అన్ని వసతులను ఆలయ కమిటీ మరియు దేవదాయ శాఖ అధికారులు కల్పించడంతోపాటు ప్రత్యేక బారికేడర్లను ఏర్పాటు చేసి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. అదే విధంగా గ్రామపంచాయతీ పరిధిలోని వసతులను స్థానిక సర్పంచ్ తిప్పేస్వామి, గ్రామ కార్యదర్శి ఈరన్న టు ఏర్పాట్లు చేశారు. హలుకూరు గ్రామవాసి బెంగళూరులో స్థిరపడిన శ్రీధర్ కుటుంబ సభ్యులచే విచ్చేసి భక్తులకు త్రాగునీరు పానకం మజ్జిగలను పంపిణీకి ఏర్పాట్లు చేశారు. శ్రీ సిద్దేశ్వర స్వామి అన్నదాసోహ కేంద్రం నందు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడానికి కమిటీ ఉపాధ్యక్షులు అశ్వత్ నారాయణ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. విచ్చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా శాంతి భద్రతల విషయంగా మడకశిర సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై వలిభాష, ఏఎస్ఐ రామాంజనేయులు తమ సిబ్బందితో గట్టి నిఘా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా భారీ స్థాయిలో అగ్నిగుండం కార్యక్రమానికి భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారుల మరియు స్థానిక ప్రజా ప్రతినిధుల మరియు నాయకుల సహకారంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు



# జర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ

**....ఈనెల 19వ తారీకు లోపు పేర్లు నమోదు చేసుకోవాలి.**

**..... ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి.**

**అనంతపురం ఫిబ్రవరి 16 సీమ వార్త:** అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ టు వీలర్ వాహనం కలిగి ఉన్న వారందరికి ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ పి జగదీష్ ఇటీవల జిల్లాలో తీసుకున్న అద్భుత నిర్ణయం నో హెల్మెట్ నో పెట్రోల్ కార్యక్రమానికి మద్దతుగా ఎస్పీ మాటలకు అనుగుణంగా జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ హెల్మెట్లు ధరించే విధంగా చూడాలన్న లక్ష్యంతో జర్నలిస్టులు ఎవరు రోడ్డు ప్రమాదానికి గురికాకుండా ఉండాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ కార్యక్రమాన్నిఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సంయుక్తంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రతి జర్నలిస్టు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి కోరారు.అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల్లో రాప్తాడు, శింగనమల, తాడిపత్రి, రాయదుర్గం, కళ్యాణ్ దుర్గం, గుంతకల్, గుత్తి, ఉరవకొండ మండల రిపోర్టర్లు తదితర నియోజకవర్గాల్లో ఉన్నటువంటి పత్రికలు ఎలక్ట్రానిక్ మీడియా కెమెరామెన్లు, ఫోటోగ్రాఫర్లు, సబ్ ఎడిటర్లు, ప్రింట్ మీడియా, చిన్న పత్రికలు యూట్యూబ్ ఛానల్స్ , సీనియర్ జర్నలిస్టులు, వెటర్న్ జర్నలిస్టులు అందరూవర్కింగ్ జర్నలిస్టులు అందరూ హెల్మెట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. ఈనెల19 తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు వారి పేర్లు అనంతపురం నగరంలోని అంకుశం పత్రిక కార్యాలయం సప్తగిరి సర్కిల్ వద్దగాని లేదా అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో వారి పేర్లను నమోదు చేసుకుని వచ్చునని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా పేర్లు నమోదు చేసుకున్న వారికి మాత్రమే ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లాలోని ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి పేర్లను నమోదు చేసుకుని హెల్మెట్ తీసుకోవాల్సిందిగా మచ్చా రామలింగారెడ్డి కోరారు.పేర్లు నమోదు చేసుకున్న వర్కింగ్ జర్నలిస్టుల కు మాత్రమే హెల్మెట్లు ఇవ్వడం జరుగుతుంది గమనించగలరు.హెల్మెట్ కావాలన్నా వారు నమోదు చేసుకోవాల్సిన వారు ఈ నెంబర్లకి ఫోన్ చేసి వారి వివరాలను నమోదు చేసుకోగలరు ఆధార్ కార్డు మీడియా కార్డు జిరాక్స్ కాపీ అందజేయగలరు



# దళిత విద్యార్థి పై దాడిచేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి:డి ఎచ్ పి ఎస్ డిమాండ్

**మడకశిర ఫిబ్రవరి 16 సీమ వార్త:** గుంటూరు జిల్లా, వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో దళిత విద్యార్థి పై జరిగిన దారుణమైన దాడి పట్ల ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని విస్మరించిన పోలీసుల తీరు పట్ల డి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ..గుంటూరు జిల్లా, వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో ఈనెల 5వ తేదీన నాగార్జున యూనివర్సి టీకి చెందిన దళిత విద్యార్థి భరత్ పై జరిగిన కిరాతక దాడిని తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఘటనలో పోలీసులు ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పి ఓ ఏ చట్టం, 1989,ఉద్దేశపూర్వకంగా విస్మరించి, సాధారణ చట్టాలను (బీఎన్ఎస్) మాత్రమే నమోదు చేయడం పట్ల డి ఎచ్ పి ఎస్ తరుపున మేము తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాము అన్నారు.

2026 ఫిబ్రవరి 5న, విగ్నాన్ యూనివర్సిటీలో జరిగిన కళాశాల వార్షికోత్సవం (విజ్ఞాన్) సందర్భంగా, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎన్యూ)లో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న భరత్ (ఎస్సీ, మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు)ని విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన ప్రభుత్వ విద్యార్థి (సోమశేఖర్, శ్రీరామ్, ఆదర్శ్ తదితరులు) కొందరు పిలిపించుకున్నారు. ముందస్తు కుట్రతో, ఆ ప్రాంతంలోని ఒక నిర్జన ప్రదేశం (సపోటా తోట)లోకి తీసుకెళ్లి, వీరు దారుణంగా దాడి చేశారు. కర్రలు, ఇనుప రాడ్లు, నంచక్స్, బెల్టులతో కొట్టి, "కరెంట్ పెట్టు.దండం పెట్టు అంటూ అరుస్తూ, భరత్ ను ప్రాణాపాయ స్థితిలోకి నెట్టారు. ఈ దాడిని వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. భరత్ తీవ్రంగా గాయపడ్డాడు. ఇంత జరిగితే పోలీసులకు అట్రాసిటీ చట్టం కనిపించక పోవడం శోచనీయం.వైరల్ వీడియోల ఆధారంగా, ఫిబ్రవరి 12న భరత్ తండ్రి ఫిర్యాదు మేరకు, చెబ్రోలు పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్టు చేసి, 14 రోజుల రిమాండ్కు పంపారు. అయితే, పోలీసులు ఈ కేసును ఎఫ్ ఐ ఆర్ నెంబర్ 28/2026) కేవలం భారతీయ న్యాయ సంహిత బి.ఎన్.ఎస్ లోని సెక్షన్ 109(1) తీ/ష 3(5) కింద మాత్రమే కేసు నమోదు చేశారు.ఈ దారుణమైన దాడికి ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు (3(1)(తీ)(ం), 3(2)(ఙ) వంటివి) ఎందుకు జోడించలేదనే ప్రశ్న తలెత్తుతుంది.బాధితుడు ఎస్సీ కుటుంబానికి చెందినవాడు, దాడి సమయంలో కులసూచకమైన పదజాలం ఉపయోగించడం, దాడి యొక్క తీవ్రత మరియు ముందస్తు కుట్రతో జరిగిన ఈ ఘటన స్పష్టంగా అట్రాసిటీ చట్టం పరిధిలోకి వస్తుంది. కేవలం సాధారణ చట్టాలను మాత్రమే నమోదు చేయడం ద్వారా,బాధితుడికి లభించాల్సిన ప్రత్యేక న్యాయస్థానం, ముందస్తు బెయిల్ నిషేధం, పెరిగిన పరిహారం వంటి రక్షణలను పోలీసులు తిరస్కరించినట్లే కదా అని ఆవేదన వ్యక్తం చేశారు .

ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించిన మేము, ఈ క్రింది డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని మరియు పోలీసు శాఖను కోరుతున్నాము.



ఎఫ్ఐఆర్ సవరణ: వెంటనే ఎఫ్ఐఆర్ ను సవరించి, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం పి ఓ ఏ చట్టం, 1989)లోని తగిన సెక్షన్లను (3(1)(తీ)(ం), 3(2)(ఙ) తదితరాలు) చేర్చాలి. ప్రత్యేక న్యాయస్థానానికి బదిలీ: ఈ కేసు విచారణను వెంటనే ప్రత్యేక న్యాయస్థానానికి స్పెషల్ కోర్టుకు బదిలీ చేయాలి. ముందస్తు బెయిల్ నిరాకరణ: నిందితులకు ఎలాంటి ముందస్తు బెయిల్ మంజూరు చేయకూడదని, అట్రాసిటీ చట్టంలోని సెక్షన్ 18 ప్రకారం స్పష్టంగా ఆదేశించాలి. బాధితునికి న్యాయం: బాధితుడు భరత్ కు వెంటనే వైద్య సహాయం, తగిన పరిహారం మరియు రక్షణ కల్పించాలి. విచారణ: ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఎస్సీ/ఎస్టీ బాధితుల కేసుల్లో అట్రాసిటీ చట్టాన్ని విస్మరించే ధోరణిపై రాష్ట్ర స్థాయి విచారణ జరపాలి.

బాధ్యులపై చర్య: ఈ కేసులో చట్టాన్ని ఉద్దేశపూర్వకంగా విస్మరించిన పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి.

ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం అనేది సామాజిక న్యాయానికి, అంబేద్కర్ స్వప్నానికి ప్రతీక. ఈ చట్టాన్ని పక్కన పెట్టడం అంటే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 (అంటరానితనం నిర్మూలన) మరియు 21 (గౌరవప్రదమైన జీవితం)ని ధిక్కరించడమే. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మా డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.

## విద్యార్థినులకు నులిపురుగుల నివారణ పై అవగాహన కార్యక్రమం

**లేపాక్షి ఫిబ్రవరి సిమా వార్త :** వైద్య ఆరోగ్య శాఖ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ జనార్దన్ సోమవారం లేపాక్షి కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమం (ఆర్ బి ఎస్ కే) స్టేట్ అబ్జర్వర్ గా నేడు మండలంలో ఉన్న అన్ని స్కూల్స్, అంగన్వాడీ సెంటర్ లలో జరుగు నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కార్యక్రమం పర్యవేక్షించడానికి వచ్చినట్లు పేర్కొ న్నారు.ఈ సందర్భంగా లేపాక్షి లో ఉన్న కస్తూరిబా గాంధీ స్కూల్ విద్యార్థులకు అవగాహన ఏర్పాటు చేశారు. శరీరంలో నులి పురుగుల వలన శరీర ఎదుగుదలకు కలుగు ఇబ్బందులని వివరించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ నాప్కిన్స్ ఉపయోగించు అవశ్యకతను వివరిం చారు. నేడు మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, అంగ న్వాడి కేంద్రాలునందు జరుగు డి వార్మింగ్ కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు. నేడు మందులు వేయించుకోలేని వారికి మళ్లీ ఈ నెల 24 వ తేదీన టాబ్లెట్స్ ఇవ్వడం జరుగుతుం దన్నారు.ఈ కార్య క్రమంలో మండల వైద్యాధికారి డా. వెంకట చిరంజీవి, ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రమణ్యం, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఖ



## అలరించిన నాట్య కళాకారుల నృత్య ప్రదర్శన.

**- మానస నృత్య కళా కేంద్రం గురువు మానస.**

**ధర్మవరం ఫిబ్రవరి 16, సీమ వార్త:** ధర్మవరం పట్టణములోని కదిరి గేటు వద్ద గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో, పట్టణంలోని చక్రవర్తి థియేటర్ వద్ద గల కాలభైరవ ఆలయ వద్ద కూడా మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల మానస నృత్య కళా కేంద్రం వారిచే నృత్య ప్రదర్శనను గురువు మానస ఆధ్వర్యంలో నిర్వహించారు. మొత్తం 15 మంది చిన్నారులచే ఈ నృత్య ప్రదర్శన గావించారు. తదుపరి ఆలయ కమిటీ వారు వారు చేసిన నృత్యం పట్ల అభినందనలు తెలుపుతూ మెమొంటోలను బహుమతులను అందజేశారు. తదుపరి గురువు మానసను ఘనంగా సత్కరించారు. గురువు మానస మాట్లాడుతూ,ఈ అద్భుతమైన అవకాశాన్ని మాకు ఇచ్చినందుకు ఆలయ కమిటీ వారికి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాట్య కళాకారుల తల్లిదండ్రులు, భక్తాదులు పాల్గొన్నారు.





# కార్పొరేషన్ అధికారుల అక్రమాలు; చర్య తీసుకోవాలని బిజెపి సభ్యులు డిమాండ్



**బళ్లారి. ఫిబ్రవరి 16 సీమ వార్త:** నగరంలోని మూడవ వార్డులోని బెంగళూరు రోడ్డులో ఖబర్ స్థాన్‌కు చెందినదిగా చెప్పబడుతున్న సుమారు 11 ఎకరాల (46902 చదరపు మీటర్లు) విస్తీర్ణంలో నకిలీ పత్రాలు సృష్టించడం ద్వారా కార్పొరేషన్ అధికారులు అక్రమానికి పాల్పడ్డారని కార్పొరేషన్ ప్రతిపక్ష నాయకుడు శ్రీనివాస్ మోత్కర్ ఆరోపించారు. నగరంలోని బాలా హోటల్‌లో ఈరోజు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి, బళ్లారి నగరంలోని పాత సర్వే నంబర్ 564/ఖూ మరియు 564/దీ ఎ.ూ. నంబర్ 650 యొక్క పేర్కొన్న ఆస్తికి సంబంధించి, ప్రభావతి గండ ప్రసాద్ పటేల్ నగర్ బళ్లారి తన పేరు మీద ఫారం నంబర్ 2 ను సృష్టించి ఆ స్థలాన్ని అక్రమంగా అన్యాక్రాంతం చేశారని అన్నారు. ఈ అన్యాక్రాంతం కోసం లింక్ పత్రాలు లేవు మరియు నగర కార్పొరేషన్ యొక్క చట్టాలు వర్తించవు మరియు వర్తించే రుసుము కూడా చెల్లించబడలేదు. మొత్తం రూ. 3442 చెల్లించినట్లు చూపబడింది, అయినప్పటికీ అది పెండింగ్‌లో ఉన్నట్లు నమోదు చేయబడింది. ఈ విధంగా, ప్రభుత్వం అనేక అక్రమ మరియు నకిలీ పత్రాలను సృష్టించి ప్రైవేట్ మరియు ప్రభుత్వ భూములను చట్టవిరుద్ధంగా అమ్మేస్తోందని ఆయన ఆరోపించారు. కార్పొరేషన్ ప్రైవేట్ మరియు ప్రభుత్వ భూములను చట్టవిరుద్ధంగా అమ్మేస్తోందని కూడా ఆయన ఆరోపించారు. కొన్ని రోజుల క్రితం కార్పొరేషన్‌లో 27 మంది ఉద్యోగులను తొలగించారని, వారిలో పన్నెండు మంది ఉద్యోగులను మరుసటి రోజు తిరిగి నియమించారని, దీని వెనుక చాలా మంది డబ్బు చేతులు మారుతున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు.

కార్పొరేషన్‌లోని మరో సభ్యుడు మరియు మాజీ మేయర్ గుర్రం వెంకటరామన్ మాట్లాడుతూ, ఈ అక్రమాలన్నీ రెవెన్యూ కమిషనర్ నందీష్ మరియు కార్పొరేషన్ కమిషనర్ల వల్లే జరిగాయని, కార్పొరేషన్ పరిపాలన సభ్యులు కూడా దీనికి సహకరిస్తున్నారని అన్నారు. కార్పొరేషన్ ఎప్పటికప్పుడు జనరల్ బాడీ సమావేశాలను నిర్వహించడం లేదు. నగర సమస్యలను అర్థం చేసుకోవడానికి వారు ప్రతి నెలా వాటిని నిర్వహించాలి, కానీ ఇప్పటివరకు 13 సమావేశాలు మాత్రమే జరిగాయి. అవినీతికి వ్యతిరేకంగా ఉన్నామని నగరంలో అనేక బ్యానర్లు ఏర్పాటు చేసిన నగర ఎమ్మెల్యేలకు కార్పొరేషన్‌లో జరుగుతున్న ఈ అవినీతి కనిపించడం లేదా అని గుర్రం వెంకటరామన్ ప్రశ్నించారు. కార్పొరేషన్‌లో జరుగుతున్న అన్ని అక్రమాలకు అధికారులే బాధ్యత వహించాలని ఆయన ఆరోపించారు. కార్పొరేషన్‌లో జరుగుతున్న అనేక అక్రమాలపై జిల్లా కలెక్టర్ లేదా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే, బిజెపి జిల్లా అధ్యక్షుడు మరియు మాజీ ఎమ్మెల్యేల నేతృత్వంలో రేపు కార్పొరేషన్ సభ్యులందరూ కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహిస్తామని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా, మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు గుడిగంటె హనుమంతప్ప, సురేఖ మల్లనగౌడ, ఈరమ్మ, కె హనుమంతప్ప, కోనంకి తిలక్ కుమార్, కె ఎస్ అశోక్, జనతా బజార్ అధ్యక్షుడు వేమన్న, తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక యువశక్తి ఆధ్వర్యంలో ఘనంగా శివరాత్రి వేడుకలు





**బళ్లారి. ఫిబ్రవరి 16 సీమ వార్త:** సాధారణంగా, కన్నడ సంస్థలు కన్నడ భాష మరియు దేశం కోసం పోరాటం నిర్వహించడం సహజం, కానీ నవ కర్ణాటక యువ శక్తి సంఘటన గత 15 సంవత్సరాలుగా శివరాత్రి నాడు మహా శివరాత్రి మనోరంజనే అనే సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది మరియు సాంస్కృతిక రంగంలో కూడా తన సేవలను అందిస్తోంది. ముఖ్యంగా, ఆ సంస్థ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్మల్ మంజునాథ్ మరియు అతని బృందం కన్నడ సేవతో పాటు సామాజిక, మతపరమైన మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంలో ఎల్లప్పుడూ ఆదర్శప్రాయంగా ఉండాలి మరియు కమ్మరచేడు మఠం యొక్క కల్యాణ స్వామి సంస్థ సేవను ప్రశంసించారు. నగరంలోని తేరు వీధిలోని దొడ్డ మార్కెట్ సమీపంలో నవ కర్ణాటక యువ శక్తి సంఘటన్ నిర్వహించిన మహా శివరాత్రి మనోరంజనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కర్ణాటక వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ బళ్లారి జిల్లా అధ్యక్షుడు ఎన్ వీరభద్ర గౌడ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. నవకర్ణాటక యువశక్తి సంఘటన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు సిద్మల్ మంజునాథ్ ప్రారంభ వ్యాఖ్యలు చేస్తూ, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మా సంస్థ వినోద సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మా ప్రాంతం మరియు పొరుగు ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. అందుకే ఈ కార్యక్రమాన్ని ఎటువంటి ద్వంద్వ సంభాషణలు, అశ్లీల సంభాషణలు లేదా ద్వంద్వ అర్థ సంభాషణలు లేకుండా చాలా క్రమపద్ధతిలో నిర్వహిస్తున్నారు. దీని కారణంగా, గత 15 సంవత్సరాలుగా మహాశివరాత్రి వినోదం ఈ ప్రాంతంలో అత్యంత విజయవంతమైన సాంస్కృతిక కార్యక్రమంగా నిలిచింది. వందలాది మంది ప్రేక్షకులు ఈ కార్యక్రమాన్ని వీక్షించి రాత్రంతా ఆనందించారు. ముఖ్యంగా జూనియర్ అంబరీష్ మిమిక్రీ మరియు హాస్యం ప్రేక్షకుల్ని నవ్వించింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దరూర్ పురుషోత్తమగౌడ కర్ణాటక యువక్ సంఘానికి చెందిన బసవరాజ్, నవ కర్ణాటక యువశక్తి సంఘానికి చెందిన బి. గిరిబాబు, హెచ్. రవికుమార్, వీరనగౌడ, ఎం. దేవేష్, సంతోష్, వామదేవయ్య, నీలకంఠ (కాంతి) మరియు అనేక మంది పాల్గొన్నారు.

# తెలుగు భాషకు కృష్ణదేవ రాయల్ వన్నెతెచ్చాడు.

**....ఎస్కేయూలో... ఘనంగా కృష్ణదేవరాయల 555వ జయంతి ఉత్సవాలు.**

**.... అభివృద్ధి పరంగా నేటి పాలకులు కృష్ణదేవరాయలను ఆదర్శంగా చేసుకోవాలి.**





**అనంతపురం ఫిబ్రవరి 16 సీమ వార్త:** అనంతపురం జిల్లా కేంద్రంలో శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో శ్రీ కృష్ణదేవరాయల 555వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఆచార్య.యం.మునినారాయణప్ప అధ్యక్షత వహించగా గౌరవ అతిథిగా విశ్వవిద్యాలయ కులఅమాత్యులు ఆచార్య.జి. వెంకట నాయుడు ,విశిష్ట అతిథిగా విశ్వవిద్యాలయ రిజిస్టర్ డాక్టర్.ఈ.రమేష్ బాబు , కీళకోపన్యాసకర్తగా,చరిత్ర శాఖ ఆచార్యులు.కె.మల్లికార్జున రెడ్డి హాజరై మాట్లాడారు.కుల అమాత్యులు ఆచార్య.జి. వెంకట నాయుడు మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరాయలు అనేక రంగాలలో నైపుణ్యం సాధించి యుద్ధ రంగంలోనే కాకుండా సంగీత,సాహిత్య రంగాల్లో కూడా విశేష ప్రావీణ్యాన్ని సాధించి విజయనగర సామ్రాజ్యాన్ని సంగీత సాహిత్య సంపదలకు వారసత్వంగా నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తాను తులు భాషకు చెందిన వాడైనప్పటికీ కర్ణాటక రాజైన తెలుగు భాష కోసం విశేషమైన కృషి చేసిన వ్యక్తిగా మనకి కనిపిస్తారన్నారు. రిజిస్టర్ డాక్టర్.ఈ.రమేష్ బాబు మాట్లాడుతూ విజయ నగర సామ్రాజ్యంలో అనేక చెరువులు త్రవించి నీటి పారుదల రంగానికి విశేష కృషి చేశారని,శ్రీ కృష్ణదేవరాయల జననం రాయలసీమ ప్రాంతానికే కాక,భారతదేశానికే తలమానికమన్నారు. కీలకోపన్యాస కర్తగా హాజరైన చరిత్ర శాఖ ఆచార్యులు కె.మల్లికా ర్జున రెడ్డి మాట్లాడుతూ విజయనగర రాజులలో శ్రీ కృష్ణదేవరాయల గొప్పతనాన్ని సాంఘిక పరంగా,ఆర్థికపరంగా, సామాజికపరంగా అతను చేసినటువంటి అనేక మార్గదర్శకాలను సహేతుకంగా వివరించారు.ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడం తద్వారా ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికై అనేక రకాల చెరువులను తవ్వించి అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. విజయ నగర సామ్రాజ్యంను బాగా విస్తరించడంతో పాటు అన్ని రంగాలను అభివృద్ధి చేశారు.ముఖ్యంగా సాంస్కృతికపరంగా సామాజికపరంగా భాషల అభివృద్ధి పరంగా నేటి పాలకులు శ్రీ కృష్ణ దేవరాయలని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన నొక్కి చెప్పారు. సభాధ్యక్షులు ఆచార్య. యం.ముని నారాయణప్ప మాట్లాడుతూ భాషల అభివృద్ధి కోసం శ్రీ కృష్ణదేవరాయలు ఎంతో కృషి చేశారని, పరభాష పరమత సహనాలకు నిలువెత్తు నిదర్శనం అని కొనియాడారు. జయంతి ఉత్సవ కార్యక్రమానికి కన్వీనర్ గా వ్యవహరించిన సామాజిక శాస్త్ర విభాగం సహాయాచార్యులు డాక్టర్.చాగంటి రామిరెడ్డి మాట్లాడుతూ నేటి యువత శ్రీ కృష్ణ దేవరాయలను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎవాల్యుయేషన్ ఆచార్య.జి.వి.రమణ , మేనేజ్మెంట్ విభాగాదిపతి ఆచార్య.పి.మురళి , ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య.సోమశేఖర్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య. రామచంద్ర ,ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్.లోకేష్ , సూపరిండెంట్.డాక్టర్.చంద్ర బాబు ,డాక్టర్.కృష్ణుడు, డాక్టర్.అనిత, ఫార్మసీ కళాశాల,ఇంజనీరింగ్ కళాశాల, వివిధ విభాగాల ఆచార్యులు, బోధనేతర ఉద్యోగులు, పరిశోధక విద్యార్థులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షుడి ఇరుముడి కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు





**మడకశిర ఫిబ్రవరి 16 సీమ వార్త** :తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గుండుమల తిప్పేస్వామి శివమాల ఇరుముడి కార్యక్రమానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి తెలుగు తమ్ముళ్లు భారీగా తరలివచ్చారు. పట్టణంలోని చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం జరిగింది. చంద్రమౌలేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులతో శ్రీశైలం క్షేత్రానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి గుండుమల రాధాకృష్ణ, జడ్పిటిసి ఉమేష్, తెలుగు యువత అధ్యక్షుడు అశోక్ నారాయణ, మూడవ వాడు అధ్యక్షుడు నరేష్, వర్తక సంఘం నాయకులు ఆదినారాయణ, రమేష్, బలిజ సంఘం నాయకులు గంగప్ప, సింగల్ విండో అధ్యక్షులు నరేష్ కన్నా, ఓబులేసు తెలుగుదేశం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తిమ్మమాంబ ఉత్సవాల్లో... నిమ్మల విద్యాధరణి.

**... శివరాత్రి వేడుకల్లో... కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, బి కె పార్థసారథి.**

**గోరంట్ల ఫిబ్రవరి 16 సీమ వార్త.**





నంబుల పూలకుంట మండలంలోని ప్రసిద్ధిగాంచిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద జరుగుతున్న మూడు రోజుల శివరాత్రి వేడుకల్లో గోరంట్ల మండలం మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి పాల్గొన్నారు. మహా శివరాత్రి సందర్భంగా తిమ్మమ్మ మర్రిమాను తిమ్మమాంబ మహాశివ రాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు ఈశా ఫౌండేషన్ సద్గురు టీం వారిచే ఆదియోగి పల్లకి సేవ ఉత్సవం,శివాంగ స్ఫూర్తి, రుద్రాభిషేకం,తిమ్మమ్మ జీవిత చరిత్ర గానం,సాంస్కృతిక కార్యక్రమాలు పెద్దఎత్తున విచ్చేసిన భక్తులుకు అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. కదిరి శాసనసభ సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కే.పార్థసారథి జాయింట్ కలెక్టర్ అభిషేక్ మౌర్య,బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఏం.ఎస్. పార్థసారథి, గోరంట్ల మాజీ ఎంపీపీ నిమ్మల విద్యాధరణి పలువురు అధికారులు, భక్తాదులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## లేపాక్షి రథోత్సవంలో వైసిపి నాయకులు సేవా కార్యక్రమాలు





**లేపాక్షి ఫిబ్రవరి సీమ వార్త :** హిందూపురం నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ దీపిక వేణురెడ్డి సూచ నలతో సోమవారం లేపాక్షి మండల కన్వీనర్ సయ్యద్ నిసార్, మండల ప్రజా ప్రతినిధులు, సీనియ ర్ నాయకులు శ్రీ దుర్గా వీరభద్ర స్వామి బ్రహ్మ రథోత్సవ కార్యక్రమంలో వైయ స్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.అనంతరం రథోత్సవ కార్య క్రమంలో పాల్గొన్న భక్తాదులకు తాగు నీరు, మజ్జిగ, అన్న ప్రసాదము పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లేపాక్షి మండలంలోని అన్ని పంచాయతీల సీనియర్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే వంతెనపై ప్రమాదకరమైన నృత్యం చేసి వీడియోలు షేర్ చేసిన యువకుడి అరెస్టు





**బళ్ళారి, ఫిబ్రవరి 16 సీమ వార్త:** నగరంలోని దుర్గమ్మ ఆలయం రైల్వే వంతెనపై ప్రమాదకరమైన ప్రదేశంలో ఒక యువకుడు తన ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా నృత్యం చేసి, వీడియోను చిత్రీకరించి, ఆ వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేశాడు. సమాచారం అందుకున్న వెంటనే, నగరంలోని బ్రూస్‌పేట్ పోలీస్ స్టేషన్ పోలీసులు వెంటనే చర్య తీసుకుని నిందితుడిని గుర్తించి అరెస్టు చేశారు. 14వ తేదీన, విశ్వనాథ్ అనే యువకుడు రైల్వే వంతెనపై ప్రమాదకరమైన రైల్వే పట్టాలపై నృత్యం చేస్తున్న వీడియోను సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లో షేర్ చేశాడు.జిల్లా పోలీసు కార్యాలయంలోని సోషల్ మీడియా యూనిట్‌లో సాంకేతిక డేటా వెరిఫికేషన్ ఆధారంగా ఈ వీడియోను గుర్తించారు. వీడియో తీసిన వ్యక్తిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బ్రూస్‌పేట్ పోలీస్ స్టేషన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌కు వెంటనే ఆదేశాలు జారీ చేశారు.బ్రూస్‌పేట్ పోలీస్ స్టేషన్ పీఐ సెక్షన్ 125 దీఛీూ-2023 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ వీడియోను తయారు చేసి షేర్ చేసిన 29 ఏళ్ల రామ్ బహదూర్ వర్మ అనే యువకుడు ప్రస్తుతం బళ్లారిలోని నక్షత్ర హోటల్ వెనుక నివసిస్తున్నాడు. అతని స్వస్థలం ఉత్తరప్రదేశ్‌లోని నందల్‌పూర్, రాజ్‌పూర్ రానియా, ఇక్కడ ఉంది. అతన్ని గుర్తించి, అదుపులోకి తీసుకుని, అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.ఆ యువకుడు బళ్లారి నగరంలోని వివిధ బహిరంగ ప్రదేశాలలో తనకు మరియు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వీడియోలు చిత్రీకరిస్తున్నాడని తెలిసింది. ఈ విషయంలో మరిన్ని అవసరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారి తెలిపారు.

## మండలంలో వైభవంగా తెప్పోత్సవం

**- సిద్దేశ్వర స్వామికి పూజలు అభిషేకములు**





**టి సుండుపల్లి ఫిబ్రవరి 16 సీమ వార్త:** మండల పరిధిలోని తిమ్మసముద్రం పంచాయతి చింత లయ్యగారి పల్లె తిరుణాల ఉత్సవాల్లో భాగంగా సిద్దేశ్వరుని తెప్ప ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకంలో నిర్వహించారు మండల పరిధిలోని తిమ్మసముద్రం పంచాయతీ చింతలయ్య గారి పల్లి తూర్పు భాగాన బహుద నది ఒడ్డున వెలసి ఉన్న సిద్దేశ్వర స్వామి ఆలయంలో తిరుణాల ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకంలో నిర్వహించారు మధ్యాహ్నం నంది వాహనంపై సిద్దేశ్వర స్వామిని ఆశీనులు చేసి ఆలయ తూర్పు భాగంలో ఉన్న కోనేటిలో తేప్ప ప్రదక్షిణ చేసి తేప్పఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలను చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తెప్పోత్సవంలో పాల్గొన్నారు

## తాగునీటి సమస్య పరిష్కారం

**మడకశిర ఫిబ్రవరి 16 సీమ వార్త:** తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాగునీటి సమస్య ఉండడంవల్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజ, రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల పరిధిలోని గోవిందాపురం పంచాయతీ ఈ గొల్ల హట్టి, గోవిందాపురం అంబేద్కర్ కాలనీ, కొత్తగా బోరు మోటర్ వేయడం జరిగింది.



సమృద్ధిగా నీరు పడటంతో ప్రజలు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకుడు జయరాం, మాజీ ఎంపీపీ రామకృష్ణ, తిమ్మరాజు గోవిందపురం ప్రజలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పే సమితి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాటకోటేశ్వరస్వామి బ్రహోత్సవాల్లో పాల్గొన్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 16 (సీమవార్త):** ధర్మవరం నియోజకవర్గం , తాడిమర్రి మండలం, చిల్లవారిపల్లి కాటకోటేశ్వరస్వామి బ్రహోత్సవాల్లో ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం





పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. చాలా సంవత్సరాల తర్వాత సాంప్రదాయ పద్ధతిలో ఐక్యంగా ఉత్సవాలు జరగడం చాలా సంతోషంగా ఉందని,గత కొన్నేళ్లుగా వివాదాలు, ఉద్రిక్తతలకు కేంద్రంగా మారిన చిల్లవారిపల్లి కాటకోటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను ఈసారి అందరిని ఒప్పించి, ఏకతాటి పైకి తీసుకొచ్చి నిర్వహించడం జరిగిందన్నారు.తదుపరి అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనీ, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.కాటకోటేశ్వరస్వామినీ దర్శించుకునేకి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్న అధికారులకు, ఆలయ సిబ్బందికి ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ తో పాటు ఆలయ నిర్వాహకులు, అధికారులు, టిడిపి నాయకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిడ్నీలు చెడిపోయి బాధపడుతున్న వ్యక్తికి బలిజ సోదరుల చేయూత.

**ధర్మవరం ఫిబ్రవరి 16, సీమ వార్త :** ఆంధ్రుల ఆంధ్రభోజ విజయనగర సామ్రాజ్యాధి చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఈరోజు ధర్మవరం పట్టణంలోని కేతిరెడ్డి కాలనీ నా4 నందు రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మల్లికార్జున ను అడ్డగిరి శ్యాం కుమార్ పరామర్శించి, కిడ్నీ వ్యాధికి వైద్య చికిత్సలు చేయించుకున్న రిపోర్ట్స్ ను పరిశీలించి



త్వరలోనే ఆయనకు వైద్య చికిత్సలకు ఏర్పాటు చేసే విధంగా చూస్తామని వారి కుటుంబానికి, భాదితునికి భరోసా కల్పించారు, సమస్యను తెలియజేసిన తక్షణమే విజయ ఫ్యాషన్స్ అధినేత గుండ్లపల్లి ధనుంజయ, కిడ్నీ వ్యాధిగ్రస్తుడైన మల్లికార్జున కుటుంబానికి 20 ఎస్త్ర ల బియ్యం, తో పాటు నిత్యవసర సరుకులు అందించగా, కేతిరెడ్డి కాలనీ పురుషోత్తం, రమణ లు 5000 ఆర్థిక సాయం అందించారు, అదేవిధంగా ఎస్ వి మెడికల్స్ సంకే అఖిల్ మల్లికార్జున కు ప్రతినెల ఉచితంగా ఆయనకు టాబ్లెట్స్ అందిస్తానని హామీ ఇచ్చారు, అదేవిధంగా అడ్డగిరి శ్యాం కుమార్, గుండ్లపల్లి ధనుంజయ, గుండ్లపల్లి రామ్మోహన్, నర్సరీ పురుషోత్తం, సంకు అఖిల్, పాకం రమణ, రిపోర్టర్ సురేష్,లిల్లీ భగవాన్, దేవరకొండ మురళి,దండు ప్రసాద్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## హేమావతి బ్రహ్మోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించండి

**- జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

**అమరాపురం ఫిబ్రవరి 16సీమవార్త :** మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి సిద్దేశ్వరస్వామి దేవాలయాన్ని సోమవారం





సాయంత్రం శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలలో ఏర్పాటుచేసిన భారీ కేడర్లను పరిశీలించడంతోపాటు శాంతి భద్రతలపై స్థానిక మడకశిర రూరల్ సీఐ రాజ్ కుమార్, అమరాపురం ఎస్సై వలిభాష ను అడిగి తెలుసుకున్నారు. బ్రహ్మోత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తును నిర్వహించాలని స్థానిక పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం సిద్దేశ్వరస్వామిని మరియు దొడ్డేశ్వర స్వామి దేవాలయంలను సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. దేవాలయ అర్చకులు ఆలయం యొక్క విశిష్టతను మరియు శ్రీ సిద్దేశ్వర స్వామి యొక్క విశిష్టతను ఎస్పీకి వివరించారు. ముఖ్యంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని ముఖ్యంగా ప్రశాంత వాతావరణంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బందోబస్తును నిర్వహించాలని పోలీసులకు ఆదేశించారు. అనంతరం దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఆలయకమిటీ చైర్మన్ కరేగౌడ్, లు ఎస్ పి ని ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఏర్పాట్లను స్థానిక పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామాంజనేయులు, శివనాయక్, అమరాపురం జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కుమార్ స్వామి,గొల్లమారనపల్లి రామచంద్రప్ప, కృష్ణమూర్తి, ఎంపీటీసీ ఓంకార్ స్వామి, దయానంద్, మహాలింగప్ప, గౌడ రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 555 వ శ్రీ కృష్ణదేవరాయల జయంతి వేడుకలు

**సోమందేపల్లి ఫిబ్రవరి 16 సీమ వార్త** :మండల కేంద్రంలోని క్రృష్ణదేవరాయల విగ్రహం వద్ద స్థానిక మండల బలిజ కులస్తులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా గుడిపల్లి గ్రామంలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద కులస్తులు నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుజాతి గర్వించ దగ్గ మహాచక్రవర్తి సాహితీ, సమరాంగన,సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఆ మహనీయునికి శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి బలిజ సేవా సంఘం తరపున ఘన నివాళు లర్పించారు.మనకు రాయలవారి పాలన అంటేనే ఒక స్వర్ణ యుగం కుల మతాలకు అతీతంగా ప్రతి పేదవాని ముఖంలో చిరునవ్వు చూడాలని తపించిన పాలకుడని, దేశభాషలందు తెలుగు లెస్స అని చాటి చెప్పారు. చెరువులు తవ్వించి వ్యవసాయాన్ని ప్రోత్సహించి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకొని పరి పలనాదక్షకుడని దక్షిణ భారతదేశంలో హిందూ సామ్రాజ్య వైభవాన్ని చాటారు. అటువంటి గొప్ప వ్యక్తి వారసులుగా మేము గర్విస్తున్నామన్నరు. మన చరిత్రను గౌరవించుకోకపోతే మనకు భవిష్యత్తు ఉండదన్నారు. కూటమి ప్రభుత్వం



రాయల వారి పుట్టినరోజును రాష్ట్ర పండుగగా ప్రకటించాలన్నారు. ఆరోజే తెలుగు భాషకు సాహిత్యానికి పెద్దపీట వేసేలా కార్యక్రమాలు చేపట్టాలని రాయలవారి పరిపాలన దక్షతను పాఠ్యాంశాలలో చేర్చాలని పేర్కొన్నారు. ఆయన వారసులుగా భావించే కాపు బలిజ



తెల్లగా ఒంటరి సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సంఘం అధ్యక్షులు అశ్వర్థ నారాయణ, గౌరవధ్యక్షుడు పులివెందల నారాయణస్వామి, జవాజి తిప్పన్న, గుడిపల్లి రమణప్ప, అగసాని చలపతి, డాక్టర్ సూర్య నారాయణ, జవాజి రమేష్, గుడిపల్లి రంగప్ప, కిరణ్ టైలర్, గంగాధర్, జనసేన వీర మహిళ సుమిత్ర రాయల్, నవీన్, ముదప్ప, గుడిపల్లి చింతలప్ప, రామదాసు, నాగభూషణం, కొత్తపల్లి అంజి, మల్లికార్జున, వేణు, వెంకటేశులు, సజ్జప్ప, ఆదినారాయణ, శ్రీనివాసులు చరణ్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కురుగోడు ఉత్సవాల్లో ఆకట్టుకున్న వస్తు ప్రదర్శనశాల ఎమ్మెల్యే జె.ఎన్. గణేష్ సందర్శన









**బళ్లారి, ఫిబ్రవరి 14 సీమ వార్త:** కురుగోడు ఉత్సవం రెండవ రోజు సోమవారం పట్టణంలోని కాంప్లి రోడ్డులోని శ్రీ ఖాదర్లింగ దర్గా సమీపంలోని శ్రీ దొడ్డ బసవేశ్వర ప్రధాన వేదిక ముందు ఏర్పాటు చేసిన వివిధ శాఖల ప్రదర్శన స్టాళ్లు ప్రజలను ఆకర్షించాయి. కర్ణాటక రాష్ట్ర సహకార చేనేత వస్త్రాల సమాఖ్య లిమిటెడ్ (కావేరి చేనేత వస్త్రాలు) అధ్యక్షుడు కూడా అయిన కంప్లీ ఎమ్మెల్యే జె.ఎన్. గణేష్ ప్రదర్శన స్టాళ్లను ప్రారంభించారు. ఆయన అనేక విభిన్న స్టాళ్లను సందర్శించి వీక్షించి తన ప్రశంసలను వ్యక్తం చేశారు. ఫల పుష్ప ప్రదర్శనలో పుష్పాలతో తీర్చిదిద్దిన నంది విగ్రహం, దొడ్డబసవేశ్వర టవర్: ఉద్యానవన శాఖ నిర్వహించిన పుష్ప ప్రదర్శనలో, పుష్పాలలో వికసించిన నంది విగ్రహం, చారిత్రక దొడ్డబసవేశ్వర టవర్ మరియు కురుగోడు ఉత్సవ్-2026కి ఆహ్వానం, ఇతర పూల కళాఖండాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. కళాకారుల చేతులతో కూరగాయల చెక్కడాలలో, పుచ్చకాయల బయటి భాగంతో సహా, వివిధ ప్రముఖుల బొమ్మలను చెక్కారు.

**ఆకర్షణీయమైన పుస్తక ప్రదర్శన:**

కురుగోడు ఉత్సవంలో పుస్తక ప్రదర్శన స్టాల్ ఆకర్షణీయంగా ఉంది. ప్రజలు సందర్శించి సమాచారం పొందడం కనిపించింది. అదేవిధంగా, శాఖ సౌకర్యాల గురించి సమాచారం అందించడానికి మత్స్య శాఖ నిర్వహించిన స్టాల్ వివిధ జాతుల చేపలను ప్రదర్శించడం ద్వారా సందర్శకుల దృష్టిని ఆకర్షించింది. రంగోలి బోర్డులపై వివిధ ప్రముఖుల చిత్రాలను గీసారు.

**వ్యవసాయ పరికరాల ప్రదర్శన:**

కురుగోడు తాలూకా వివిధ గ్రామాలతో రూపొందించబడింది మరియు వ్యవసాయమే జీవనాధారమని చూడవచ్చు. ఉత్సవంలోని వివిధ స్టాల్లలో వ్యవసాయ శాఖ సౌకర్యాలు, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు సహా వివిధ ఆధునిక వ్యవసాయ పరికరాల ప్రదర్శనలు ఉన్నాయి. రైతులు వాటిని సందర్శించి, వాటిని చూస్తూ వాటి గురించి సమాచారం పొందారు.

కురుగోడు జాయ్ రైడ్ బై స్కైస్ ప్రారంభించబడింది:

కురుగోడు పండుగ యొక్క ప్రధాన ఆకర్షణ, 'కురుగోడు జాయ్ రైడ్ బై స్కైస్', హెలికాప్టర్ ద్వారా ఆకాశం నుండి కురుగోడు వాతావరణాన్ని చూసే అవకాశం.

ఎమ్మెల్యే జె.ఎన్. గణేష్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మన కురుగుడులోని దేవాలయాలు, కొండలు, పచ్చని ప్రదేశాలను చూడటానికి ఇది ఒక సువర్ణావకాశం, ప్రతి ఒక్కరూ ఈ బైక్ రైడ్‌ను తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలి' అని ఆయన అన్నారు.

ధనవంతులు మాత్రమే కాకుండా; మధ్యతరగతి వారు కూడా పాల్గొని హెలికాప్టర్లలో ప్రయాణించాలనే ఉద్దేశ్యంతో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. రూ.3500 ఖర్చు సరసమని ఆయన అన్నారు.

కురుగోడు తహశీల్దార్ నరసప్పతో పాటు వివిధ శాఖల తాలూకా స్థాయి అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పల్లె ప్రజలకు అండగా... యువ నేతలు తోడుగా.

.... ముద్దలకుంటపల్లి చెరువు కట్టకు మరమ్మతులు.

....ప్రజా సేవా కార్యక్రమాల్లో......టిడిపి యువ నాయకుడు రెడ్డి చెరువు కట్ట కుమార్, నరేష్ లు

**గోరంట్ల ఫిబ్రవరి 16 సీమ వార్త.:** కొండాపురం పంచాయతీ ముద్దల కుంటపల్లి గ్రామంలో కుంటకట్ట పైన ఉన్నటువంటి గుంతలను జెసిబి సహాయంతో గుంతలను మట్టితో పూడ్చడం జరిగింది రెడ్డి చెరువు కట్ట తెలుగుదేశం యువనాయకుడ్. కుమార్ ్, నరేష్ లు ఈ కార్యక్రమాన్ని ప్రజల కోసం చేయడం జరిగింది అలాగే రోడ్డు కు ఇరు వైపుల ఉన్న ముళ్ళచెట్లను కూడా జెసిబి సహాయంతో క్షుణ్ణంగా తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది సాగునీటి సంఘం అధ్యక్షుడు + వేణు గోపాల్, డీలర్ చంద్ర శేఖర్, టీడీపీ అధ్యక్షుడు



సురేష్,టీడీపీ సీనియర్ నేత నీరుగంటి నరసింహులు, టీడీపీ సీనియర్ నేత + మునెప్ప,టీడీపీ యువ నేత మల్లెల నరేష్, టీడీపీసీనియర్ నేత సూరి రాగిమకుల పల్లి, టీడీపీ సీనియర్ నేత సికిందర్ బిగ్,రాంపురం సీనా మడిచెక్కల ఓబులేసు, ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్, యానిమేటర్



మంజునాథ్ , గణేష్,టీడీపీ యువ కార్యకర్తలు,శేషు గంగాద్రి, యానిమేటర్ గొల్ల వినయ్ కుమార్, అంగజాల నరసింహులు,మడిచెక్కల శంకరప్ప, నరేంద్ర కంగారెడ్డి పల్లె.మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.. కుమార్ కి గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి ఉత్సవాలు....

**- రాయల్ కాపునాడు క్యాలెండర్ ఆవిష్కరణ....**

**తనకల్లు ఫిబ్రవరి 16 సీమవార్త న్యూస్....:** మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ శివసాయి కళ్యాణ మండపంలో శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించబడ్డాయి. బలిజ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నాయకులు, బలిజ, కులస్తులు ఘన నివాళులు అర్పించారు. సభా ప్రాంగణం జై శ్రీ కృష్ణ దేవరాయ జయజయధ్వానాలతో మార్మోగి, ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, దూరదృష్టి గల పరిపాలకుడిగా, ప్రజాహితాన్ని లక్ష్యంగా పెట్టుకున్న మహానుభావుడిగా శ్రీకృష్ణదేవరాయలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. కర్ణాటకఆంధ్ర ప్రాంతాల అభివృద్ధికి బలమైన పునాది వేసి, వ్యవసాయం, వాణిజ్యం, నీటిపారుదల, సైనిక పరిపాలన రంగాల్లో అపూర్వ సంస్కరణలు చేపట్టిన రాజుగా ఆయనకు ప్రత్యేక స్థానం ఉందన్నారు.



ఆయన పాలన ముగిసి వందల ఏళ్లు గడిచినా, అభివృద్ధి దిశగా చూపిన మార్గదర్శకత్వం నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

తెలుగు సాహిత్య వికాసానికి ఆయన అందించిన ప్రోత్సాహం అపూర్వమని, అష్టదిగ్గజాలను పోషించి తెలుగు భాషకు విశిష్ట గౌరవం తీసుకొచ్చారని గుర్తుచేశారు. కళలు, సంస్కృతి, సాహిత్య రంగాల్లో ఆయన చూపిన ఆదరణ భారత చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిందని వివరించారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని, సమాజ అభ్యున్నతి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కొక్కంటి క్రాస్‌లో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేయాలని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సభలో తెలియజేశారు. కార్యక్రమం



అనంతరం స్నేహసమ్మేళనంగా ముగించారు. ఈ కార్యక్రమంలో కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి పెద్ద వీరయ్య, యూత్ అధ్యక్షుడు కృష్ణతేజ, నియోజకవర్గ అధ్యక్షులు కొండా మల్లికార్జున, నల్లచెరువు అధ్యక్షుడు చంద్ర, బలిజ కులస్తులు, బాగేపల్లి అశోక్, మాజీ జెడ్పిటిసి రవీంద్ర, ఎంపీటీసీలు రమణ, ఆదినారాయణ, సనత్ కుమార్,అన్నమయ్య జిల్లా కాపునాడు జిల్లా అధ్యక్షుడు సనత్ కుమార్, కొట్టు అస్వర్త్ కుమార్, పీజీ మల్లికార్జున, బంగారు విజయ్ కుమార్,పలవర శ్రీనివాసులు, సీతక శ్రీనాథ్, గోవిందు నరేష్,కిట్టు, దొరస్వామి, వెంకటనారాయణ,శ్రీనివాసులు, మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని బలిజ బంధువు,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలకు రీ నోటిఫికేషన్ జారి.

- ఎక్సైజ్ సీఐ ఎన్.చంద్రమణి.

**ధర్మవరం ఫిబ్రవరి 16, సీమ వార్త ;** ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్, ధర్మవరం పరిధి లోని మద్యం దుకాణాలకు రీ-నోటిఫికేషన్ జారి చేయబడినది అని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎన్. చంద్రమణి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, జి ఎస్ నెంబర్ ఎస్ ఎస్/13 - బత్తలపల్లి మండలం, జి ఎస్ నెంబర్ ఎస్ ఎస్/18- ముదిగుబ్బ మండలంలో రీనోటిఫికేషన్ ఉంటుందని తెలిపారు.సత్య సాయి జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ప్రొహిబిషన్ , ఎక్సైజ్ జిల్లా అధికారి ఏస్.గోవింద నాయక్ ద్వారా పై రెండు మద్యం దుకాణాలకు రీ-నోటిఫికేషన్ జారి చేయబడినది అని తెలిపారు. పై దుకాణాలకు సంబందించి అర్హత కలిగిన అబ్యార్తుల నుంచి ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ విధానాలలో ధరకాస్తులు ఆహ్వానించబడుతున్నవి అని తెలిపారు. దరఖాస్తులు ఫిబ్రవరి 12వ తేదీ నుండి 21వ తేదీ సాయంత్రం 05.00 గంటల వరకు స్వీకరించబడును అని తెలిపారు. సత్య సాయి జిల్లా లోని 08 ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ల పరిధి లో ధరకాస్తులు సమర్పించవచ్చు అని తెలిపారు.ప్రతి మద్యం దుకాణానికి ధరకాస్తులు చేసుకోవడానికి రూ .2,00,000/- నాన్- రిఫండబుల్ అప్లికేషన్ ఫీజుచెల్లించవలెను అని తెలిపారు.ధరకాస్తులు పరిశీలన అనంతరం ఫిబ్రవరి 23వ ఉదయం 08.00 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం, పుట్టపర్తి నందు, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో లాటరీ పద్ధతిలో దుకాణాల కేటాయింపు నిర్యహించబడును అని తెలిపారు.దరకాస్తులు గేజిట్ నోటిఫికేషన్ లో పేర్కొన్న అర్హత ప్రమాణాలు, నిబంధనలు, షరతులు పూర్తిగా పరిశీలించి దరకాస్తులు సమర్పించవలసినదిగా వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధించి ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్, ధర్మవరం , ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ జిల్లా కార్యాలయం పుట్టపర్తి సంప్రదించవలసినది గా వారు తెలిపారు.



# బళ్లారి నగరంలో 10 సిటీ బస్సులు సంచారం

**బళ్లారి, ఫిబ్రవరి 16 సీమ వార్త:** నగరంలోని ప్రజా ప్రయాణీకులకు ఆర్థిక, సమర్థవంతమైన మరియు సురక్షితమైన నగర రవాణా సౌకర్యాలను అందించడానికి, బళ్లారి విభాగానికి 10 కొత్త నగర రవాణా బస్సులను కేటాయించారు. కొత్త నగర రవాణా 10 బస్సుల నుండి 07 రూట్లలో 10 షెడ్యూల్‌లు మరియు బళ్లారి నగర ప్రజా ప్రయాణీకుల కోసం 10 రూట్లను నడపాలని ప్రణాళిక వేసినట్లు కాకర్సా కార్పొరేషన్ బళ్లారి డివిజన్ డివిజనల్ కంట్రోలర్ ఇనాయత్ బాగ్బన్ తెలిపారు.



**సిటీ బస్సుల రూట్స్ వివరాలు ఇలా ఉన్నాయి:**

**ఎస్.పి. సర్కిల్-అల్లిపుర (1 బస్సు):** దుర్గమ్మ ఆలయం, జదీ, గడగి చెన్నప్ప సర్కిల్, దీూచీూ సిటీ ట్రాన్స్‌పోర్ట్ స్టాప్ పాయింట్, రైల్వే సర్కిల్, ఎ.=.+. సర్కిల్, రంగ మదిర, వాల్మీకి భవన్, కౌల్ బజార్, ఎదీ శానిటోరియం, వినాయక్‌నగర్. ఎూఎూ. సర్కిల్- ట్రామా కేర్ సెంటర్ (1 బస్సు): దుర్గమ్మ ఆలయం, జదీ, గాదగి చెన్నప్ప సర్కిల్, దీూచీూ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ స్టాప్ పాయింట్, రైల్వే సర్కిల్, ఎ.=.+. సర్కిల్, రంగా మదిర, వాల్మీకి భవన్, కౌల్ బజార్ ఎస్పీ సర్కిల్-బండిహట్టి(1 బస్సు): దుర్గమ్మ దేవాలయం, జదీ, గాదగి చెన్నప్ప సర్కిల్, దీూచీూ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ స్టాప్ పాయింట్, రైల్వే సర్కిల్, ఎ.=.+. సర్కిల్, రంగా మదిర, వాల్మీకి భవన్, కౌల్ బజార్, ఖూనితానా మసీదు, కేంద్రీయ విద్యాలయ.

**ఞాణ-బిసిలహళ్లి(2 బస్సులు):** ఞాణ క్రాస్, వాసవి స్కూల్, ఫైర్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, ఎూఎూ. సర్కిల్, దుర్గమ్మ దేవాలయం, జదీ, గాదగి చెన్నప్ప సర్కిల్, దీణూ గ్రౌండ్, సంగం సర్కిల్, కొత్త జిల్లా పరిపాలన భవనం, బళ్లారి, పటేల్‌నగర్, తార్నాథ్ హాస్పిటల్ ఓ పి డి-హుస్సేన్ నగర్ (2 బస్సులు): ఓ పి డి క్రాస్, వాసవి స్కూల్, ఫైర్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, ఎస్పీ సర్కిల్, దుర్గమ్మ దేవాలయం, సి బి టి, గడగి చెన్నప్ప సర్కిల్, బీడీఏ గ్రౌండ్, సంగం సర్కిల్, కొత్త జిల్లా పరిపాలనా భవనం, బళ్లారి, పటేల్‌నగర్.

ఎస్పి సర్కిల్- ప్రశాంత్‌నగర్ (1 బస్సు): దుర్గమ్మ ఆలయం, సి బి టి, గడగి చెన్నప్ప సర్కిల్, దీూచీూ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ స్టాప్, రైల్వే సర్కిల్, ఎ.=.+. సర్కిల్, రంగా మదిర, వాల్మీకి భవన్, కౌల్ బజార్, బెల్గల్ క్రాస్,కొత్త బస్టాండ్- సంగనకల్లు (2 బస్సులు): బండిమోట్ క్రాస్, సెంట్రల్ బస్టాండ్, హెచ్ ఆర్ జి సర్కిల్, రైల్వే సర్కిల్, బిఎస్ఎన్ఎల్ నగర్ ట్రాన్స్‌పోర్ట్ స్టాప్, గడగి చెన్నప్ప సర్కిల్, సి బి టి, దుర్గమ్మ దేవాలయం, గాంధీనగర్, గాంధీనగర్ మార్కెట్, కే ఈ బి, సద్గురు కాలనీ, వాజ్‌పేయి నగర్ వరకు సిటీ బస్సుల రాకపోకలు కొనసాగుతాయి.

# తిమ్మమ్మ మర్రిమాను... ఖ్యాతిని మరింత పెంచుతాం..!!





**నంబులపూలకుంట: ఫిబ్రవరి 16(సీమ వార్త):** ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మ మర్రిమానలో తిమ్మమాంబ మహాశివ రాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజులు శివనామ స్వరం మారు మ్రోగింది. ఈశా ఫౌండేషన్ సద్గురు టీం వారిచే ఆదియోగి పల్లకి సేవ ఉత్సవం,శివాంగ స్ఫూర్తి,రుద్రాభిషేకం,తిమ్మమ్మ గారి జీవిత చరిత్ర గానం,సాంస్కృతిక ఆకట్టుకున్నాయి దీంతో మర్రిమానులు భక్తులతో, పర్యాటకుల సందడితో పోటెత్తింది, పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు, పర్యాటకులకు ఎమ్మెల్యే కందికుంట అన్నదాన వసతి ఏర్పాటు చేశారు. తిమ్మమ్మమర్రి మానులో ఆదివారం రాత్రి ఎంపీ బీకే పార్థసారథి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఇరువురు పర్యాటకలను భక్తులు ఉద్దేశించి మాట్లాడుతూ తిమ్మమ్మ మర్రిమాను పర్యాటక హబ్బుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కూడా సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. దీంతోపాటు పర్యాటక ప్రాంతం అభివృద్ధి కోసం జనసంచారం పెరిగేందుకు మరిమానులు ఐదు కోట్లు పైబడి కమ్యూనిటీ భవనం త్వరలో ఏర్పాటు చేస్తామని సభలో కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే 20 ఏళ్ల కదిరి నియోజకవర్గ రాజకీయ ప్రస్తావనపై ఆయన కష్టనష్టాలు ఒడిదుడుకులు గెలుపు ఓటముల ప్రసంగించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ మౌర్య, మాజీ బిజెపి ఎమ్మెల్యే ఎమ్మెస్ పార్థసారథి, ఆర్డీవో వివి శర్మ, తాహసిల్దార్ దేవేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దేశవాళి పశువుల్ని కాపాడుకుందాం..!!

-మొదటిపేజీ తరువాయి

వచ్చిన వారికి పరిటాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ముగింపు దశలో పోటీలను ఎమ్మెల్యే పరిటాల సునీత వీక్షించారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, రైతులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. నాగ నందీశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పోటీలను వీక్షించారు. ఈ పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా బహుమతుల ప్రదానం జరిగింది. మొదటి బహుమతి కర్నూలు జిల్లా జొన్నగిరి మండలంకి చెందిన అద్దంకి మస్తానీ యాదవ్ 30వేలు, 2వ బహుమతి విడపనకల్లు మండలం పెంచలపాడుకు చెందిన రాకెట్ల బీమ లింగప్పకు 25వేలు, 3వ బహుమతిబొమ్మనహాళ్ మండలం లింగదాలకు చెందిన ఎర్రి స్వామికి 20వేలు, 4వ బహుమతి బొమ్మనహాళ్ మండలం ఉద్దేహాల్ కు చెందిన బసన్నకు 15వేలు, 5వ బహుమతి ఉరవకొండ మండలం కౌకుంట్లకు చెందిన గాలి సీనప్పకు 10వేలు, 6వ బహుమతి వజ్రకరూరు మండలం ధర్మపురికి చెందిన అజిత్ కుమార్ కు 8వేలు, 7వ బహుమతి కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పులికొండ గ్రామానికి చెందిన మాధవరాజుకు 5వేలు, 8వ బహుమతి ఆత్మకూరు మండలం బి.యాలేరుకు చెందిన నాగరాజుకు 3వేల రూపాయల చొప్పున ప్రదానం చేశారు. పోటీల్లో పాల్గొన్న దేశవాళి ఎద్దుల యజమానులకు సన్మానం చేసి రెండు రాగి గ్లాసులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సాంప్రదాయ పోటీలు నిర్వహించడం వలన మంచి స్నేహపూర్వక వాతావరణ ఉంటుందన్నారు. అలాగే పశువుల పెంపకాన్ని ప్రోత్సహించినట్టు అవుతుందన్నారు. ముఖ్యంగా దేశవాళి పశువుల వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని.. ఇటీవల ఇతర జాతి పశువుల పెంపకం ఎక్కువగా చూస్తున్నామన్నారు. పాడి రైతులందర్నీ దేశవాళి ఆవుల పెంపకం చేపట్టేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

**గ్రామాల్లో ఎక్కడా నీటి సమస్య రానివ్వద్దు.. ఎమ్మెల్యే సునీత**

వేసవి కాలం నేపథ్యంలో గ్రామాల్లో ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గ్రామాల్లో ఎక్కడెక్కడ నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. రానున్న మూడు నెలల్లో ఎక్కడైన సమస్యలు వచ్చే అవకాశం ఉందా.. వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న అంశాల గురించి చర్చించారు. ఎక్కడైనా నిధులు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే ప్రభుత్వంతో మాట్లాడి నిధులు తీసుకొస్తామన్నారు. దీనిపై ఎక్కడా నిర్లక్ష్యం వహించవద్దన్నారు. అలాగే గ్రామాల వారిగా ఏమైనా పనులు పెండింగ్ లో ఉన్నాయా అన్నది కూడా ఒక నివేదిక సిద్ధం చేయాలన్నారు. ఇప్పటికే జరుగుతున్న పనుల గురించి ఎంపీడీఓలనడిగి వివరాలు తెలుసుకున్నారు...

## శివ నామస్మరణలో...మార్మోగిన లేపాక్షి..!!

-మొదటిపేజీ తరువాయి



స్వామి అమ్మవార్లను బ్రహ్మరథోత్సవం పై ఆసీనులు కాగా.. స్వామివారికి పూజలు నిర్వహించి రథం ఆలయం చు ట్టూ ప్రదర్శన గావిం చారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని స్వామివారి బ్రహ్మ రథోత్సవం నిర్వహించడం జరుగుతోంది. బ్రహ్మ రథోత్సవానికి ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి భక్తులే కాకుండా కర్ణాటక తమిళనాడు ప్రాంతాల నుంచి భక్తులు అశేషంగా తరలివచ్చారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి దుర్గా పాపనేశ్వర వీరభద్ర స్వామి రథోత్సవానికి యాత్రికులు సైతం తరలిరావడం జరిగింది. మహిమాన్వితుడైన స్వామివారి భక్తులు నామస్మరణ జపిస్తుంటే లేపాక్షి వీధులన్నీ శంభో శంకర అంటూ నామస్మరణ ... భక్తులు బ్రహ్మర థోత్సవం దర్శించుకొని ఈ ఏడాదంతా మాకు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఈ ఏడాది కనివిని ఎరుగని రీతిలో స్వామివారి బ్రహ్మోత్సవాలను కొనసాగించారు. ఆలయ కమిటీ చైర్మన్ రామానందం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాట్లను సైతం చేశారు. బ్రహ్మ రథోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీతో పాటు లేపాక్షి కి చెందిన దాతలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి తమ దాతృత్వాన్ని చాటుకోవడం జరిగింది. హిందూపురం డిఎస్పి ఆధ్వర్యంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హిందూపురం సిఐ పలువురు ఎస్సైలు పోలీస్ సిబ్బంది బ్రహ్మ రథోత్సవ కార్యక్రమంలో నిఘా నేత్రలతో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## ఘనంగా జరిగిన శ్రీకృష్ణదేవరాయల 556వ జయంతి వేడుకలు.

- ధర్మవరం బలిజ సంఘం నాయకులు.





**ధర్మవరం ఫిబ్రవరి 16, సీమ వార్త;** ధర్మవరం పట్టణంలోని బలిజసంఘం నాయకులు శ్రీకృష్ణదేవరాయల 556వ జయంతిని బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బలిజ కళ్యాణమండపం వద్ద నుండి తెరు బజార్, అంజుమాన్ సర్కిల్, పిఆర్టి స్ట్రీట్, కళా జ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బలిజ సంఘం తాత్కాలిక అధ్యక్షుడు కదిరింటి శ్రీరాములు మాట్లాడుతూ, తన పరిపాలనా విధానాలతో కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల అభివృద్ధికి బీజం వేసిన దార్శినికుడు శ్రీకృష్ణదేవరాయులు అని కొనియాడారు. ఆయన పాలన గతించి వందల ఏళ్లు గడుస్తున్నా ఆయన సాధించిన అభివృద్ధి, పరిపాలనలో ప్రవేశపెట్టిన విధానాలు నేటికీ కొనసాగుతుండడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో కదిరింటి శ్రీరాములు, మాసపల్లి సాయికుమార్, పసుపులేటి కళ్యాణ్, సంకు అఖిల్, ఫణి కుమార్, సంద్రా రమేష్, అరవింద్, గుండ్లపల్లి ధనుంజయ, పెద్దిరెడ్డి గారి శ్రీనివాసులు, దాసరి సురేష్, శ్యామ్, మహేష్, లోనుకోట బాబు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత సుందరంగా మోహిని భస్మాసుర కూచిపూడి నృత్య నాటిక.

- శ్రీ లలిత నాట్య కళా నికేతన్ గురువులు బాబు బాలాజీ శిష్య బృందం.





**ధర్మవరం ఫిబ్రవరి 16, సీమ వార్త :** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని పెనుకొండ లోని మహాధ్యాన యోగేశ్వర మూర్తి సన్నిధిలో భోగ సముద్రం జల వన పరిరక్షణ సమితి వారు మహా శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన జాగరణ కార్యక్రమం లో ధర్మవరం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ గురువులు బాబు బాలాజీ, కమల బాలాజీ, రామ లాలిత్య శిష్య బృందం 20 మంది పాల్గొని "మోహిని భస్మాసుర" కూచిపూడి నృత్య నాటిక ను అత్యంత సుందరంగా ప్రదర్శించారు. వారి అద్భుత నృత్య నాట్య నాటిక ప్రదర్శనను వేల సంఖ్యలో భక్తులు, ప్రజలు, జల వన పరిరక్షణ సమితి వారు వీక్షించి గురువులను,శిష్యులను ప్రశంసించారు. అనంతరం కమిటీ వారు గురువులను సన్మానించి, నాట్యకళాకారులకు బహుమతులు అందచేశారు

## శ్రీకృష్ణ దేవరాయలు పాలనా కాలం స్వర్ణ యుగం.

- శ్రీకృష్ణదేవరాయల జీవితం ఎందరికో ఆదర్శం.
- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.





**ధర్మవరం ఫిబ్రవరి 16, సీమ వార్త;** శ్రీకృష్ణదేవరాయలు జీవితం ఎందరికో ఆదర్శమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని బస్టాండ్ వద్ద గల శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి వారి జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తెలుగు భాషకు ఆంధ్రుల గౌరవానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. రాయలు జీవితము నుంచి ప్రతి వ్యక్తి ప్రేరణ పొందాలని, వారి అడుగుజాడల్లో సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమములో కూడా వారు పాల్గొని అందరికీ అన్నదానం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విందు కార్యక్రమంలో రామా శ్రీనివాస్



**టి. సుండుపల్లి, ఫిబ్రవరి 16 సీమ వార్త:** మండల పరిధిలోని పెద్దబలిజపల్లి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా సంప్రదాయబద్ధంగా పలు ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయ్ కుమార్ కుమార్తెకు, నంద్యాల మురళీమోహన్ కుమారుడు జ్యోతిరామ్ కుమార్తె శివహేమశ్రీలకు పరమేశ్వరునికి పుట్టువెంట్రుకల మొక్కులు చెల్లించారు. అనంతరం కూటాలమ్మ వారికి బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమానికి జనసేనతెలుగుదేశం శ్రేణులు, బలిజ సంఘం నాయకులు, విద్యాబోధకులు, పలువురు ప్రముఖులు, గ్రామస్తులు, బంధుమిత్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నేత రామా శ్రీనివాస్ పాల్గొని కుటుంబ సభ్యులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.